



# నేటి దిక్సూచి

www.netidiksuchi.com

తెలుగు దినపత్రిక

TGTEL/25/A3190





ప్రచురణ. రంగారెడ్డి, సంపుటి:01 సంచిక :172 ఎడిటర్ పి. అలివేలు పేజిలు : 04, వెల. 2రూ/ బుధవారం- 22 - జూలై- 2026

## తిరిగి వస్తామంటే వారిని చేర్చుకోను

### పార్టీ వీడిన నేతలకు మమత నో ఎంట్రీ బోర్డు

- పార్టీ వీడిన నేతలను తిరిగి చేర్చుకోబోమని మమత స్పష్టీకరణ
- బీజేపీకి వ్యతిరేకంగా ఇండియా కూటమి ఐక్యంగా పోరాడాలని పిలుపు
- లౌకికవాదం, సమాఖ్య స్ఫూర్తి పరిరక్షణకు ఇది అవసరమని వెల్లడి




ఢిల్లీ : పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అధినేత్రి మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇటీవల పార్టీని వీడి వెళ్లిన నేతలను తిరిగి చేర్చుకునే ప్రసక్తే లేదని ఆమె స్పష్టం చేశారు. అదే సమయంలో, రాష్ట్రంలో బీజేపీని ఎదుర్కొనేందుకు 'ఇండియా' కూటమిలోని పక్షాలన్నీ ఐక్యంగా ఉండాల్సిన అవసరాన్ని ఆమె నొక్కిచెప్పారు.

### అప్పుడు ధన్ ఖడ్ ను దించేశారు- ఇప్పుడు 'నీట్ ' నిరసనలను అణచివేస్తున్నారు"

### మోదీ సర్కార్ పై జైరాం రమేశ్ ఫైర్




★రైతుల కోసం మాట్లాడినందుకే మాజీ ఉపరాష్ట్రపతి ధన్ ఖడ్ చేత బలవంతంగా రాజీనామా చేయించారంటూ జైరాం రమేశ్ ఆరోపణలు

ఢిల్లీ : నీట్ పేపర్ లీకేజీలపై విద్యార్థులు నిరసనలు చేపడుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మోదీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. గతంలో రైతుల దుస్థితిపై ఆందోళన వ్యక్తం చేసిన, మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ చేత బలవంతంగా రాజీనామా చేయించారని, ఇప్పుడు పేపర్ లీకేజీలపై

### మోదీ, అమిత్ షా రాజీనామా చేయాలి

## విద్యార్థులకు క్షమాపణ చెప్పాలి'

### ప్రధాని నివాసం వద్ద కాంగ్రెస్ ధర్నా

- మోదీ ఇంటి ముందు రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ ధర్నా
- విద్యార్థులపై జరిగిన లాఠీ ఛార్జీకి బాధ్యత వహిస్తూ మోదీ రాజీనామా చేయాలని డిమాండ్



ఢిల్లీ : నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంపై ఢిల్లీలో ఆందోళన చేసిన విద్యార్థులపై లాఠీఛార్జ్‌కు నిరసనగా కాంగ్రెస్ నేతలు ప్రధాని మోదీ నివాసం వద్ద ధర్నాకు దిగారు. విద్యార్థులపై లాఠీఛార్జ్‌కు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సహా అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, ఇతర ముఖ్యనేతలు ప్రధాని నివాసం వద్ద బైఠాయించి నిరసన తెలియజేశారు. అంతకుముందు దేశంలోని యువత పట్ల కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు ఏమాత్రం సరికాదని రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. దేశంలో యువతకు అవకాశాలు పూర్తిగా సన్నగిల్లాయని, వారికి ఉన్న మిగతా..2లో

### ఎల్ నినో సవాళ్లకు తెలంగాణ సర్కార్ పక్కా ప్రణాళిక



- ఎల్ నినో సవాళ్లను ఎదుర్కొనేందుకు తెలంగాణ సర్కార్ పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.
- మంగళవారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఎల్ నినోపై రాష్ట్రస్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు.

హైదరాబాద్, జులై 21: ఎల్ నినో సవాళ్లను ఎదుర్కొనేందుకు తెలంగాణ సర్కార్ పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఎల్ నినోపై రాష్ట్రస్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు.

### ఉత్తమ్ కుమార్ రెడ్డి మాటలు నమ్మిన రైతులు

## తీవ్రంగా నష్టపోయారు

- దేవాదుల నుంచి నీళ్లు రాక రైతులు నష్టపోయారన్న హరీశ్
- దేవాదుల కింద ఎన్ని రిజర్వాయర్లు ఉన్నాయో కూడా ఉత్తమ్ కు తెలియదని ఎద్దేవా
- నీళ్ల నిర్వహణపై ప్రభుత్వానికి అవగాహన లేదని విమర్శ




హైదరాబాద్ : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యలను నమ్మి దేవాదుల ప్రాజెక్టు కింద నారుమడులు పోసుకున్న రైతులు ఇప్పుడు నీళ్లు లేక తీవ్రంగా నష్టపోయారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి మాటలు నమ్మి నాట్లు వేసుకుంటే, ఇప్పుడు నీళ్లు రాక ఆ నారుమడులన్నీ ముదిరిపోయి పుచ్చిపోయే పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు. దేవాదుల నుంచి 38.16 టీఎంసీల నీటిని ఎత్తిపోసి, 22 రిజర్వాయర్లను నింపి ప్రతి ఎకరాకు సాగునీరు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం డైలాగులు కొట్టిందని విమర్శించారు. అసలు ఆ నీళ్ల మంత్రికి దేవాదుల కింద ఎన్ని రిజర్వాయర్లు ఉన్నాయో కూడా తెలియదని హరీశ్ ఎద్దేవా చేశారు. అసలు కాంగ్రెస్ ప్రభుత్వానికి నీళ్ల నిర్వహణపై కనీస అవగాహన లేదని విమర్శించారు. దేవాదుల అనేది బీఆర్ఎస్ నిర్మించిన ప్రాజెక్టు అని, ఆ విషయం కూడా కాంగ్రెస్ నాయకులకు తెలియకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కాళేశ్వరం విషయంలో కుంటిసాకులు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేసిన ప్రభుత్వం... మరి దేవాదుల వద్ద నీళు ఎత్తడానికి ఏం అడ్డంకి వచ్చిందో సమాధానం చెప్పాలని నిలదీశారు. తాను ప్రెస్ మీట్ పెట్టి నిలదీసిన తరవాతే మంత్రులు మిగతా..2లో

### పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్న హరీశ్ రావు



- ఈ ప్రభుత్వంలో సన్న వడ్ల కుంభకోణం అనేది అవాస్తవమని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.
- దీనిపై మీడియా - సోషల్ మీడియాలో వస్తున్న వార్తల్లో నిజం లేదని అన్నారు.
- కొందరు కావాలని సన్న వడ్ల కుంభకోణం అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

హైదరాబాద్, జులై 21: ఈ ప్రభుత్వంలో సన్న వడ్ల కుంభకోణం అనేది అవాస్తవమని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. దీనిపై మీడియా - సోషల్ మీడియాలో వస్తున్న వార్తల్లో నిజం లేదని అన్నారు. కొందరు కావాలని సన్న వడ్ల కుంభకోణం అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వంలో మిగతా..2లో

## మంగళగిరిలో 1331 మందికి ఇళ్ల పట్టాల పంపిణీ



'మన ఇల్లు మన లోకేశ్' కార్యక్రమానికి శ్రీకారం

సుమారు 7.30 గంటల పాటు

నిలబడే పట్టాలు అందించిన మంత్రి లోకేశ్

లబ్ధిదారులకు పట్టాతో పాటు నూతన వస్త్రాలు బహూకరణ

అమరావతి : మంగళగిరి నియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసేందుకు ఉద్దేశించిన 'మన ఇల్లు మన లోకేశ్' కార్యక్రమం మంగళగిరిలో ఓ పండుగలా జరిగింది. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చేతుల మీదుగా తొలిరోజు 1331 మంది లబ్ధిదారులకు శాశ్వత ఇళ్ల పట్టాలను అందజేశారు. మంగళగిరిలోని మిగతా..2లో

## ఉద్యమకారులకు న్యాయం చేసే విషయంలో ఆలస్యం చేయవద్దు



ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం కోసం పోరాడిన ఉద్యమకారులకు న్యాయం చేసే విషయంలో ఆలస్యం చేయవద్దని

తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీకి టీఆర్ఎస్

అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు.

హైదరాబాద్, జులై 21: ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం కోసం పోరాడిన ఉద్యమకారులకు న్యాయం చేసే విషయంలో ఆలస్యం చేయవద్దని తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీకి టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ఉద్యమకారులకు న్యాయం చేయాలంటూ కవిత రూపొందించిన నివేదికను ఆ కమిటీకి అందజేశారు. మంగళవారం ట్యాంక్ బండ సమీపంలోని అమరజ్యోతి కార్యాలయంలో ఉద్యమకారుల ఎంపిక కమిటీ సమావేశం అయింది. ఈ సమావేశంలో కవిత మాట్లాడుతూ.. మిగతా..2లో

### నేరాల నియంత్రణకు త్వరలోనే ప్రత్యేక టాస్క్‌ఫోర్స్




- అంబేద్కర్ కళావేదికలో 'ఫ్యూచర్-రెడీ ఏపీ పోలీస్ రిట్రీట్-2026'
- మహిళలపై జరుగుతున్న దాడులు 4 శాతం తగ్గుముఖం
- గంజాయి నిర్మూలనకు 'ఈగల్' వ్యవస్థ

అమరావతి : 2047 కల్లా పోలీస్ వ్యవస్థలో ప్రత్యేక మార్పులు తీసుకొస్తామని హోంమంత్రి అనిత అన్నారు. విజయవాడలోని అంబేద్కర్ కన్వెన్షన్ హాల్ లోని 'ఫ్యూచర్-రెడీ ఏపీ పోలీస్ రిట్రీట్-2026' వర్క్‌షాప్‌లో పాల్గొన్న హోంమంత్రి అనిత, భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనేందుకు ఈ కార్యక్రమం అత్యంత కీలకమైనదని స్పష్టం చేశారు. ఈ సదస్సు రెండు రోజుల పాటు (జులై 21, 22) జరగనుంది. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:

### ఏపీలో యూఏఈ ఫుడ్ క్లస్టర్.. దావోస్ ఒప్పందానికి

## కీలక ముందడుగు

- దావోస్‌లో కుదిరిన ఒప్పందానికి కార్యరూపం
- ముఖ్యమంత్రి చంద్రబాబుతో యూఏఈ ఆర్థిక మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ భేటీ
- మామిడి, అరటి వంటి ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్ కల్పనే లక్ష్యం
- ఏపీ ప్రభుత్వం, యూఏఈ మధ్య కుదిరిన కీలక భాగస్వామ్యం



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఏడాది దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో కుదిరిన మరో కీలక ఒప్పందం కార్యరూపం దాల్చే దిశగా ముందడుగు పడింది. రాష్ట్రంలో ఫుడ్ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీ నేతృత్వంలోని ప్రతినిధి బృందం భేటీ అయింది. ఈ ఏడాది దావోస్ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరిపిన చర్చల సందర్భంగా ఏపీలో ఫుడ్ క్లస్టర్ ఏర్పాటుకు యూఏఈ సంసిద్ధత వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఆ ఒప్పందాన్ని ఆచరణలోకి తీసుకురావడంలో భాగంగా యూఏఈ ప్రతినిధులు అమరావతికి వచ్చారు. ఆహార శు ద్ధి రంగంలో ఆంధ్రప్రదేశ్‌లో మిగతా..2లో

### 2019లో ప్రభుత్వం కొనసాగి ఉంటే 2021 నాటికి పోలవరం పూర్తయ్యేది




- జలవనరుల శాఖపై సచివాలయంలో మంత్రి నిమ్మల శ్వేతపత్రం విడుదల
- ముఖ్యమైన ప్రాజెక్టులు స్థితిగతులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- 2028కి 36 ప్రధాన ప్రాజెక్టులను పూర్తి చేస్తామని ప్రకటన

అమరావతి : గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధికి రూ.24,611 కోట్లు ఖర్చు చేయగా అందులో రూ.12,484 కోట్లు రాయలసీమలోని సాగునీటి ప్రాజెక్టులకు ఖర్చు చేశామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.

మొదటి పేజ తరువాయి

# ఏపీలో యూఏఈ ఫుడ్ క్లస్టర్..
# దావోస్ ఒప్పందానికి కీలక ముందడుగు

ఒక పూర్తిస్థాయి వ్యాల్యూచైన్ ఏర్పాటు చేయాలని యూఏఈ నిర్ణయించింది. దీనికోసం ఏపీ ప్రభుత్వం, యూఏఈ మధ్య అధికారికంగా భాగస్వామ్యం కుదిరింది. ఈ భాగస్వామ్యం ద్వారా రాష్ట్రంలో అధికంగా పండే మామిడి, అరటి, కోకో వంటి ఉద్యాన ఉత్పత్తులను శుద్ధి చేసి, నాణ్యతా ప్రమాణాలతో ప్యాక్ చేసి, అంతర్జాతీయ మార్కెట్లకు తరలించేందుకు అవసరమైన వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. ఇది రాష్ట్రంలోని రైతులకు మేలు చేయడంతో పాటు, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ కీలక సమావేశంలో యూఏఈ ప్రతినిధులతో పాటు రాష్ట్ర మంత్రి టీజీ భరత్, ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమల శాఖల ఉన్నతాధికారులు, ఏపీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు (ఈడీబీ) అధికారులు పాల్గొన్నారు.

# మంగళగిరిలో 1331 మందికి ఇళ్ల పట్టాల పంపిణీ

సీకే కన్వెన్షన్ సెంటర్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 9:30 గంటలకు ప్రారంభమైన పట్టాల పంపిణీ సాయంత్రం 5 గంటల వరకు నిరంతరాయంగా కొనసాగింది. లబ్ధిదారుల 'పట్టా'భిషేకం అనదగ్గ ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ దాదాపు ఏడున్నర గంటల పాటు నిలబడే ఉండడం విశేషం. ప్రతి లబ్ధిదారుడికి ఆయనే స్వయంగా పట్టాలు అందించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు. పట్టా పత్రాలతో పాటు లబ్ధిదారులందరికీ నూతన వస్త్రాలను కూడా మంత్రి లోకేశ్ బహూకరించారు. సుదీర్ఘ సమయం పాటు ఒకేచోట నిలబడి ఓపికగా పట్టాలు పంపిణీ చేయడంపై కార్యక్రమంలో పాల్గొన్న పలువురు నాయకులు, ప్రజలు ప్రశంసలు తెలిపారు.

# ప్రధాని నివాసం ముందు కాంగ్రెస్ ధర్నా
# పోలీసుల అదుపులో రాహుల్ గాంధీ, అఖిలేశ్

తాజాగా ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు. "నీట్ అక్రమాలు, దానిపై జరుగుతున్న ఆందోళనలు సహా అన్ని అంశాలపై పార్లమెంట్‌లో చర్చించేందుకు ప్రభుత్వం అంగీకరించాలని రాహుల్ గాంధీ కోరారు. ఇందుకు ప్రభుత్వం అంగీకరిస్తే, వెంటనే తమ నిరసనలను విరమిస్తామని నాకు చెప్పారు. నేను ప్రభుత్వాధినేతలకు ఆ విషయం చెప్పి, వారి అభిప్రాయాలను తెలుసుకొన్న కొద్ది సేపటిలోనే రాహుల్ తో మాట్లాడాను. నీట్ , దానికి సంబంధించిన ఉద్యమాలు, ఇతర విషయాలపై పార్లమెంట్ లో చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాహుల్ గాంధీకి హామీ ఇచ్చాను. ఇది విన్న రాహుల్ గాంధీ దీనికి మాత్రమే తాను అంగీకరించనని చెబుతూ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు కూడా హామీ కావాలని కోరారు. అంతకు ముందు కేవలం చర్చ జరగాలని మాత్రమే మీరు డిమాండ్ చేశారని గుర్తు చేశాను. దానికి ఆయన ఇప్పుడు తన డిమాండ్లు మారాయని అన్నారు. రాహుల్ లాంటి నేత తన మాట తప్పడం దురదృష్టకరం, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం" అని జితేంద్ర సింగ్ విమర్శించారు.

# ఉత్తమ్ కుమార్ రెడ్డి మాటలు
# నమ్మిన రైతులు తీవ్రంగా నష్టపోయారు

హెలికాప్టర్ వేసుకుని అక్కడికి పరిగెత్తారని తెలిపారు. రేపే మోటార్లు నడుపుతామని మంత్రులు ఒకరిని మించి ఒకరు ఉపన్యాసాలు దంచారని, కానీ ఎనిమిది రోజులు గడిచినా ఇప్పటికీ 10 మోటార్లు కూడా స్టార్ట్ కాలేదని ఎద్దేవా చేశారు. మంత్రులు వెళ్లిన రోజు ఏడు మోటార్లు నడిస్తే, తెల్లారేసరికి అవి ఐదుకి పడిపోయాయని, కాంగ్రెస్ మంత్రుల మాటలు కోటలు దాటుతున్నాయే తప్ప చేతల్లో శూన్యమని అన్నారు.

# పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్న హరీశ్ రావు

ఈ కుంభకోణం జరిగి ఉండవచ్చని ఆరోపించారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పని పారదర్శకంగా జరుగుతుందని వివరించారు. ధరలు పెంచి టెండర్ కోడ్ చేస్తే.. ఎవ్వరూ ముందుకు రాలేదని అన్నారు. అందుకే మళ్ళీ పిలిచారని తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీటిపారుదలలో ఎక్స్‌పర్ట్ అయితే.. హరీశ్ రావును మంత్రి పదవి నుంచి కేసీఆర్ ఎందుకు తొలగించారంటూ ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి సందేహం వ్యక్తం చేశారు. ముందు టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాలంటూ హరీశ్ రావుకు సూచించారు. దేవాదులలో 7 పంపులు నడుస్తున్నాయని.. నేడు మరో రెండు అందుబాటులోకి వస్తాయని అన్నారు. రూ.14 వందల కోట్ల సంగతి ఏమిటో ముందు సమాధానం చెప్పాలంటూ హరీశ్ రావును మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.

# ఎల్ నినో సవాళ్లకు తెలంగాణ సర్కార్ పక్కా ప్రణాళిక

ఈ సదస్సుకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతోపాటు మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. వ్యవసాయం, తాగునీరు, విద్యుత్ రంగాలపై ఈ ప్రభావాన్ని తగ్గించేందుకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. ప్రతి గ్రామంలో ఎల్ నినోపై అవగాహన కల్పించడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రైతులకు తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. పగటి పూట సోలార్ విద్యుత్ వినియోగం పెంచి ఆర్థిక భారం తగ్గిస్తామని చెప్పారు. ఎల్ నినో కారణంగా వర్షాకాలంలోనూ వేసవిలో ఉన్నంత విద్యుత్ డిమాండ్ ఉందని వివరించారు. గ్రిడ్ స్థిరత్వానికి స్మార్ట్ ఎనర్జీ మేనేజ్‌మెంట్ అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాల వారీగా కూడా ఎల్ నినో అవగాహన సదస్సులు నిర్వహించాలని ఈ సందర్భంగా ఉన్నతాధికారులను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు.

# తిరిగి వస్తామంటే వారిని చేర్చుకోను

కోల్‌కతాలో మంగళవారం ఓ కార్యక్రమంలో మమత బెనర్జీ మాట్లాడారు. లౌకికవాదాన్ని, సమాఖ్య స్ఫూర్తిని, ప్రజా సంక్షేమ పాలనను కాపాడుకోవడానికి ప్రతిపక్షాల ఐక్యత ఎంతో ముఖ్యమని ఆమె పేర్కొన్నారు. విపక్ష కూటమిలోని పార్టీలు విభేదాలను పక్కన పెట్టి ఏకం కావాలని పిలుపునిచ్చారు. పార్టీని వీడిన ద్రోహులను ఎప్పటికీ తిరిగి చేర్చుకోబోమని, ఈ విషయంలో తనకు ఎలాంటి భేషజాలు లేవని స్పష్టం చేశారు. "పార్టీని వీడుతున్న వారికి నేను ఒక్కటే చెబుతున్నాను. బీజేపీకి మద్దతుగా నిలవాలనుకుంటే నేరుగా ఆ పార్టీలోనే చేరి ఎన్నికల్లో పోటీ చేయాలని సవాల్ చేస్తున్నాను. ఎంత ఎక్కువ మంది వెళ్లిపోతే నాకు అంత సంతోషం. ఆయా స్థానాలను యువ నాయకులతో భర్తీ చేస్తాను" అని మమతా బెనర్జీ వ్యాఖ్యానించారు.

# పాక్ విక్టిమ్ కార్డ్ వ్యూహం విఫలం- యథావిధిగా సింధు జలాల ఒప్పందం పునరుద్ధరణ సాధ్యం కాదు: భారత్

పాక్ ఉగ్రవాదానికి స్వస్తి పలకాల్సిందే- అప్పటి వరకు సింధు జలాల ఒప్పందం నిలిపివేస్తాం- మరోసారి స్పష్టం చేసిన భారత్

ఢిల్లీ : సింధు జలాల ఒప్పందం ప్రస్తుత రూపంలో ఇక కొనసాగే అవకాశం లేదని భారత్ తేల్చిచెప్పింది. పాకిస్థాన్ ఉగ్రవాదానికి ఇచ్చే మద్దతును నమ్మదగిన విధంగా, శాశ్వతంగా నిలిపివేసే వరకు ఈ ఒప్పందాన్ని నిలిపివేసి ఉంచుతామని స్పష్టం చేసింది. 1960లో కుదిరిన ఈ ఒప్పందం గురించి మళ్లీ ఆలోచించాలన్నా, లేదా పునఃసమీక్షించాలన్నా పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని ఆపడమే ప్రాథమిక షరతు అని, ఆ తర్వాతే చర్చలు సాధ్యమవుతాయని పేర్కొంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం, తాము బాధితులమంటూ ప్రపంచవ్యాప్తంగా సానుభూతి పొందేందుకు పాకిస్థాన్ చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం ఫలించడం లేదు. ఇటీవలే కెనడా విదేశాంగ మంత్రి పాకిస్థాన్ లో పర్యటించినప్పుడు, ఈ అంశాన్ని లేవనెత్తాలని పాక్ పట్టుబట్టింది. అయితే ఏ దేశమూ పాక్ వాదనలను నమ్మడం లేదు. సింధు నదీ జలాల ఒప్పందం ప్రకారం, ఏదైనా వివాదం వస్తే దశల వారీగా పరిష్కరించుకోవాలి. మొదట రెండు ప్రభుత్వాల మధ్య ద్వైపాక్షిక చర్చలు జరగాలి. ఆ తర్వాత తటస్థ పరిశీలకులను (న్యూట్రల్ అబ్జర్వర్స్ )ను సంప్రదించాలి. చివరి దశలో అంతర్జాతీయ న్యాయస్థానాన్ని ఆశ్రయించాలి. కానీ పాకిస్థాన్ ఈ నిబంధనలను ఉల్లంఘించి, నేరుగా న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. అందుకే ఈ న్యాయస్థానం తీర్పు, నిర్ణయాలు ఏవీ తమ నిర్ణయాన్ని మార్చలేవని భారత్ స్పష్టం చేసింది. అంతర్జాతీయ వేదికలపై కూడా ఈ ఒప్పందం గురించి మాట్లాడుతూ పాక్ నవ్వులపాలు అవుతోంది. వాస్తవానికి పాక్ తన భూభాగంలోని జలవనరులపై డ్యామ్ లు నిర్మించుకోవడానికి లేదా నీటిని నిల్వ చేసుకోవడానికి ఎలాంటి ఆంక్షలు లేవు. కానీ పాక్ ఆ పనులేవీ చేకుండా, సమస్యలన్నింటికీ భారతదేశమే కారణమని ప్రపంచానికి చెప్పాలని విఫలయత్నం చేస్తోంది. అక్కడితో ఆగకుండా, భారత్ పరిధిలోకి వచ్చే తూర్పు నదులపై చేపడుతున్న పనులపై కూడా అనవసర ఫిర్యాదులు చేస్తోంది.

అప్పుడు పాకిస్థానే వద్దని కోరింది!

ఇండస్ వాటర్ ట్రీటీని పునఃసమీక్షించాలని 2023లో భారత్ కోరినప్పటికీ పాకిస్థాన్ దానిని నిరాకరించింది. 1960లో కుదిరిన ఈ ఒప్పందం 1950ల నాటి ఇంజినీరింగ్ సాంకేతికతపై ఆధారపడి ఉంది. గత ఆరు దశాబ్దాల్లో భారత్ జనాభా, అభివృద్ధి అవసరాలు, స్వచ్ఛమైన ఇంధనాల (క్లీన్ ఎనర్జీ) అవసరాలు, తాగునీరు, సాగు నీటి డిమాండ్, వాతావరణ మార్పుల వల్ల ఎదురవుతున్న సవాళ్లు, సాంకేతిక సమార్థ్యాలు పూర్తిగా మారిపోయాయి. ఈ వాస్తవాలను పాకిస్థాన్ ముందు ఉంచినప్పటికీ, వారు అప్పట్లో చర్చించడానికి నిరాకరించారు. పైగా అంతర్జాతీయ వేదికలపై సాంకేతికపరమైన సాకులు చూపుతూ భారత్ చేపట్టిన జల విద్యుత్ ప్రాజెక్టులను ఆలస్యం చేయడానికి పాక్ ప్రయత్నించింది. ఈ ఒప్పందాన్ని నిలిపివేయడానికి గల కారణమేంటి? కశ్మీర్ లోని పహల్గాంలో హిందూ పర్యటకులే లక్ష్యంగా పాక్ ఉగ్రవాదులు దాడి చేసి 26 మంది పౌరులను ఘోరంగా చంపేశారు. దీనితో 2025 ఏప్రిల్ 23న జరిగిన క్యాబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ (సీసీఎస్) సమావేశంలో ఈ సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేయాలని భారత్ నిర్ణయించింది. పరస్పర నమ్మకం, సద్భావన, శాంతియుత సహజీవనం ఉన్నప్పుడు ఈ ఒప్పందం సాధ్యమని, కానీ పాక్ ఉగ్రచర్యల వల్ల ఆ వాతావరణం పూర్తిగా దెబ్బతిన్నదని పేర్కొంది. వాస్తవానికి ఈ ఒప్పందాన్ని భారత్ నిలిపివేసినప్పటికీ, మానవతా దృక్పథంతో వరదలు వచ్చినప్పుడు పాకిస్థాన్

# నేరాల నియంత్రణకు త్వరలోనే ప్రత్యేక టాస్క్‌ఫోర్స్

మొదటి పేజ తరువాయి

'ఫ్యూచర్-రెడీ ఏపీ పోలీస్ రిట్రీట్-2026'లో ఐఆ హరీశ్ గుప్తా సహా పలువురు అధికారులు పాల్గొన్నారు. నేరాల నియంత్రణకు సీఎం త్వరలోనే ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయనున్నట్లు హోంమంత్రి వెల్లడించారు. 2001లో ముఖ్యమంత్రి చంద్రబాబు పోలీస్ రిట్రీట్ కార్యక్రమం నిర్వహించినట్లు ఐఆ హరీశ్ గుప్తా గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తులో పోలీస్ ట్రైనింగ్, రిక్రూట్‌మెంట్ సహా నేరాల నియంత్రణకు చేపట్టనున్న చర్యలపై హరీశ్ గుప్తా ప్రసంగించారు. అదేవిధంగా హోంమంత్రి అనిత కూడా పోలీసుల గురించి ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వ హయాంలో పోలీసుల ద్వారా అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు.

### ఫ్యూచర్-రెడీ ఏపీ పోలీస్ రిట్రీట్-2026

కార్యక్రమం ముఖ్య లక్ష్యం: "నేరం ఆధునికమైతే పోలీసింగ్ అంతకంటే ఆధునికం కావాలి" అనే నినాదంతో మారుతున్న కాలానికి అనుగుణంగా సరికొత్త నేరాలను అదుపు చేయడం, పోలీస్ వ్యవస్థలో కీలక సంస్కరణలు తీసుకురావడమే ఈ సదస్సు లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ & హ్యాకింగ్, మహిళలు, చిన్నారుల భద్రత, డ్రోన్ థ్రెట్స్ మేనేజ్‌మెంట్, ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు వంటి అంశాలపై ఈ సదస్సులో కీలక దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో కొన్ని అంశాలపై నేర శాతాన్ని తగ్గించామని అనిత పేర్కొన్నారు. రాష్ట్రంలో వివిధ అంశాలపై మార్పు: మహిళలపై జరుగుతున్న దాడులను 4 శాతం తగ్గించామని అనిత కార్యక్రమంలో వెల్లడించారు. గంజాయిని అరికట్టడం కోసం 'ఈగల్' లాంటి ఒక ప్రత్యేక వ్యవస్థను తీసుకొచ్చామని వివరించారు. ఎస్పీలు, పోలీసుల సహకారంతో గంజాయి సాగును అరికట్టామని తెలిపారు. సీఎం చంద్రబాబు ఎంతో అనుభవం ఉన్న నాయకులు అని హోంమంత్రి తెలిపారు. క్షేత్రస్థాయిలో పోలీసులు అందించే సేవల్లో ప్రభుత్వం ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని అనిత హామీ ఇచ్చారు. సైబర్ నేరాలు, రౌడీయిజం సోషల్ మీడియా దుర్వినియోగాన్ని అరికట్టడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆమె నొక్కి చెప్పారు. ఆధునిక కాలపు నేరాలను ఎదుర్కోవడానికి అత్యాధునిక సాంకేతికతను వినియోగించుకోవాలని పోలీసులకు హోంమంత్రి సూచించారు. మహిళలు, పిల్లల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఈగల్' వ్యవస్థ ద్వారా గంజాయి సాగు, అక్రమ రవాణాపై ఎస్పీలు, ఇతర పోలీసు అధికారులు సమర్థవంతమైన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. పోలీసు శాఖను బలోపేతం చేసేందుకు ఇప్పటికే 6,000 కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేశామని చెప్పారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను మరింత పటిష్ఠం చేసేందుకు ఒక ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయనున్నట్లు కూడా హోంమంత్రి అనిత ప్రకటించారు. "ఏ రాష్ట్ర అభివృద్ధిలోనైనా, పెట్టుబడులను ఆకర్షించడంలోనైనా శాంతి భద్రతలు కీలక పాత్ర పోషిస్తాయి. మీరు కేవలం రక్షకులు మాత్రమే కాదు, రాష్ట్ర పురోగతిలో భాగస్వాములుగా కూడా వ్యవహరిస్తారు. విభిన్న దృక్పథాలు కలిగిన పోలీసు సిబ్బందిని ఒకచోట చేర్చడమే ఈ సమావేశం ప్రధాన ఉద్దేశ్యం. రాబోయే రెండు దశాబ్దాలకు సంబంధించి పోలీసు వ్యవస్థ భవిష్యత్తు కోసం ఒక ప్రణాళికను రూపొందించడం వంటిది ఈ కార్యక్రమం"

# 2019లో ప్రభుత్వం కొనసాగి ఉంటే 2021 నాటికి పోలవరం పూర్తయ్యేది

మొదటి పేజ తరువాయి

36 ప్రధాన ప్రాజెక్టులను రూ.35,555 కోట్లతో 2028 డిసెంబర్ నాటికి పూర్తి చేసేందుకు రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను మంత్రి వివరించారు. తెలుగుదేశం పార్టీకి ముందు తెలుగుదేశం ఆవిర్భావం తర్వాత అన్నట్లుగా రాష్ట్ర ఇరిగేషన్ రంగాన్ని చూడాలని మంత్రి అన్నారు. విధ్వంసమైన జలవనరుల రంగాన్ని రెండేళ్లలో గాడిలో పెట్టి ఇరిగేషన్ క్యాలెండర్ ప్రకటించుకుని ముందుకెళ్తున్నామని మంత్రి నిమ్మల తెలిపారు. 2019లో ప్రభుత్వం కొనసాగి ఉంటే పోలవరం 2021కల్లా పూర్తయ్యేదని గుర్తు చేశారు. జగన్ ఒక్క చాన్స్ అంటూ వచ్చి డయాఫ్రమ్ వాల్ ధ్వంసం చేశారని ధ్వజమెత్తారు. గత 2 ఏళ్లలో రూ.1050 కోట్లు ఖర్చు చేసి జులై 2026 నాటికి పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి నీటి సరఫరా లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి వివరించారు.

### 2019లో ప్రభుత్వం కొనసాగి ఉంటే 2021 నాటికి పోలవరం పూర్తయ్యేది: మంత్రి నిమ్మల

పూర్తికాని వెలుగొండను జాతికి అంకితం చేసిన ఘనత జగన్ కే దక్కుతుందని మంత్రి నిమ్మల ఎద్దేవా చేశారు. ఐదేళ్లలో గొడ్డకి పార్టీ రూ.981 కోట్లు వెలుగొండకు వెచ్చిస్తే గత రెండేళ్లలో రూ.1108.12 కోట్లు ఖర్చు చేశామని స్పష్టం చేశారు. రూ.3,870 కోట్లతో హంద్రీనీవా 2 దశల పనులు 100 రోజుల్లో పూర్తి చేశామని వెల్లడించారు. జలవనరుల శాఖపై సచివాలయంలో మంత్రి శ్వేతపత్రం విడుదల చేశారు. ముఖ్యమైన ప్రాజెక్టులు 2024నాటి పరిస్థితులు తాజా స్థితిగతులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. "ఐదేళ్ల వైఎస్సార్సీపీ విధ్వంస పాలనతో చాలా నష్టపోయాం. ఇప్పుడిప్పుడే అన్ని వ్యవస్థలు మళ్లీ దారిలోకి వస్తున్నాయి. 2014-2019 మధ్య పోలవరం ప్రాజెక్టు పనులు ముమ్మరంగా సాగాయి. పోలవరం ప్రాజెక్టు 72 శాతం పనులు పూర్తి చేశాం. మరో ఐదేళ్లు పాలన కొనసాగి ఉంటే పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేది. ఒక్క ఛాన్స్ అంటూ వచ్చిన జగన్ విధ్వంసంతో పాలన మొదలుపెట్టారు." -నిమ్మల రామానాయుడు, జలవనరుల శాఖ మంత్రి ఎవరెంత హెచ్చరించినా ఖాతరు చేయలేదు: పోలవరం ప్రాజెక్టుకు భూములిచ్చిన నిర్వాసితులు మోసానికి గురయ్యారని పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా గొడ్డలి పార్టీ మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను నిర్వాసితులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా పోలవరం ప్రాజెక్టుకు, నిర్వాసితులకు కూడా ఖర్చు పెట్టకుండా దారి మళ్లించారని ఆరోపించారు. నిర్వాసితులను ఏనాడు పట్టించుకోని వైఎస్సార్సీపీకి ప్రాజెక్టుపై మాట్లాడే నైతిక హక్కు లేదని విమర్శించారు. ఏజెన్సీలు, కాంట్రాక్టులు రద్దు చేయవద్దని చెప్పినా గత ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని ఎవరెంత హెచ్చరించినా గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఖాతరు చేయలేదని మంత్రి నిమ్మల అన్నారు. 17 నెలల పాటు ఏజెన్సీ, అధికారులు లేకుండా రివర్స్ టెండరింగ్ పేరుతో గత ప్రభుత్వం తప్పిదం చేసిందని 2020లో వచ్చిన వరదలకు డయాఫ్రంవాల్ దెబ్బతిందని నిపుణులు చెప్పారని తెలిపారు. 17 నెలలపాటు కాలయాపన చేయడమే తప్పిదమని నాడు చెప్పారని ఇంకా ఇది ప్రకృతి తప్పిదం కాదని మానవ తప్పిదమని నాటి ప్రభుత్వానికి నిపుణులు రిపోర్టు ఇచ్చారని వెల్లడించారు.

# మోదీ, అమిత్ షా రాజీనామా చేయాలి- విద్యార్థులకు క్షమాపణ చెప్పాలి'

మొదటి పేజ తరువాయి

ఏకైక మార్గమైన పోటీ పరీక్షల వ్యవస్థను సైతం నాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జంతర్ మంతర్ వద్ద ఆందోళనల్లో గాయపడి రామ్‌మనోహర్ లోహియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను రాహుల్ పరామర్శించారు. దిల్లీలో విద్యార్థులపై దాడి ఘటనపై ప్రధాని ఎందుకు మౌనంగా ఉన్నారని రాహుల్ ప్రశ్నించారు. ఈ ఘటనపై ప్రధాని వెంటనే విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భారత్ లో తమకు భవిష్యత్తే లేదన్న విద్యార్థుల ఆవేదన పూర్తిగా న్యాయమైనదేనని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఈ పరిస్థితులకు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నేతలతో జితేంద్ర సింగ్ చర్చ మోదీ ఇంటి ముందు కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కాంగ్రెస్ నేతలు చేతులకు తాళ్లు కట్టుకొని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకొని అక్కడి నుంచి తరలిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం తమ వాదనను పార్లమెంటులో ఆలకించడం లేదని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. రహదారులపైకి వచ్చి ఆందోళన చేస్తుంటే పోలీసులు అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం



చేశారు. దీనితో ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ నేతలతో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ చర్చలు జరుపుతున్నారు. మరోవైపు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బలగాలను మోహరించారు.

### విద్యావ్యవస్థను నాశనం చేస్తున్నారు!

అంతకుముందు దేశంలో యువత పట్ల కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు ఏమాత్రం సరికాదని రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. దేశంలో యువతకు అవకాశాలు పూర్తిగా సన్నగిల్లాయని, వారికి ఉన్న ఏకైక మార్గమైన పోటీ పరీక్షల వ్యవస్థను సైతం నాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జంతర్ మంతర్ వద్ద ఆందోళనల్లో గాయపడి రామ్‌మనోహర్ లోహియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను రాహుల్ పరామర్శించారు. దిల్లీలో విద్యార్థులపై దాడి ఘటనపై ప్రధాని ఎందుకు మౌనంగా ఉన్నారని రాహుల్ ప్రశ్నించారు. ఈ ఘటనపై ప్రధాని వెంటనే విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భారత్ లో తమకు భవిష్యత్తే లేదన్న విద్యార్థుల ఆవేదన పూర్తిగా న్యాయమైనదేనని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఈ పరిస్థితులకు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు.

### అరెస్ట్ అయినవారి జాబితా కావాలి!

మరోవైపు కాక్రోచ్ జనతా పార్టీ నిరసనలు చేపట్టిన నేపథ్యంలో, పోలీసులు అరెస్టు చేసి, ఎఫ్ ఐఆర్ నమోదు చేసిన నిరసనకారుల జాబితాను విడుదల చేయాలని ఆప్ అధినేత కేజ్రీవాల్ దిల్లీ పోలీసులను కోరారు. ఈ మేరకు మంగళవారం దిల్లీ డీసీపీకి ఆయన ఓ లేఖ రాశారు. చాలా మందిపై ఎలాంటి ఎఫ్ ఐఆర్ నమోదు చేయకుండానే అదుపులోకి తీసుకున్నట్లు తనకు తెలిసిందని అన్నారు. అందువల్ల బాధితులకు న్యాయ సహాయం చేసేందుకు వీలుగా ఎఫ్ ఐఆర్ జాబితాను, అరెస్టు చేసిన నిరసనకారుల వివరాలను తక్షణం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# అప్పుడు ధన్ ఖడ్ ను దించేశారు- ఇప్పుడు 'నీట్ ' నిరసనలను అణచివేస్తున్నారు"

మొదటి పేజ తరువాయి

నిరసనలు చేస్తున్న యువతను, విద్యార్థులను అణచివేస్తున్నారని ఆరోపించారు. నీట్ -యూజీ 2026 పేపర్ లీక్ వ్యవహారంపై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నిరసనలు తెలుపుతూ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్న తరుణంలో కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. "జగదీప్ ధన్ ఖడ్ ను ప్రధాని మోదీ అత్యంత ఘనంగా ఉపరాష్ట్రపతి పదవిలో కూర్చోబెట్టారు. అయితే ఆ తర్వాత రైతుల దుస్థితిపై పదేపదే ఆందోళన వ్యక్తం చేస్తూ, వారి పట్ల మోదీ సర్కార్ ఉదాసీనంగా వ్యవహరిస్తోందని జగదీప్ ధన్ ఖడ్ విమర్శించారు. దీనితో సరిగ్గా ఏడాది క్రితం ఆయనను, హఠాత్తుగా, బలవంతంగా రాజీనామా చేయించారు. ఇప్పుడు నీట్ -యూజీ 2026 పేపర్ లీకేజీపై విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న అత్యవసర సమస్యల విషయంలోనూ అలాంటి నిర్లక్ష్యమే స్పష్టంగా కనిపిస్తోంది" అని జైరాం రమేశ్ ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు. "భారత ఉపరాష్ట్రపతిగా, రాజ్యసభ ఛైర్మన్ గా ఆయనకు ఐదేళ్ల పదవీ కాలం ఉంది. అయినప్పటికీ ఆయనను కేవలం మూడేళ్లు పూర్తయిన దశలోనే బలవంతంగా రాజీనామా చేయించారు. కనీసం రాజ్యసభ సభ్యుల నుంచి ధన్ ఖడ్ కు మర్యాదపూర్వకమైన, అధికారిక వీడ్కోలు కూడా లభించలేదు" అని జైరాం రమేశ్ అన్నారు. కాగా, ఆరోగ్య కారణాలు చూపుతూ జగదీప్ ధన్ ఖడ్ 2025 జులై 21న భారత ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ పదవులకు రాజీనామా చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాసిన లేఖలో, వైద్యుల సలహాపై తన ఆరోగ్య సంరక్షణ కోసం ఈ రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు. దీనితో ఆయన రాజీనామాను రాష్ట్రపతి ఆమోదించారు.

### ధర్మేంద్ర రాజీనామా చేయాల్సిందే!

సీజేపీ ప్రతినిధి బృందం సోమవారం కేంద్ర ఆరోగ్యమంత్రిత్వ శాఖ మంత్రి, రాజ్యసభ సభా నాయకుడు జేపీ నడ్డాను కలిసి తమ డిమాండ్లను వినిపించారు. ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాలని, నీట్ పరీక్షకు సిద్ధమవుతూ ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రూ.1 కోటి పరిహారం అందించాలని డిమాండ్ చేసింది. అలాగే ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సోనన్ వాంగ్ చుక్ ను తక్షణమే అక్కడి నుంచి విడుదల చేయాలని కోరింది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు తమ నిరసన కొనసాగుతుందని స్పష్టం చేసింది. కాగా, ప్రభుత్వంతో చర్చలు జరపాలనే ప్రతిపాదన ముందుగా నిరసనకారుల నుంచే వచ్చిందని నడ్డా తెలిపారు. వారు నిరసన దీక్ష విరమించాలని విజ్ఞప్తి చేశారు.

### హింసాత్మకంగా మారిన ర్యాలీ

మరోవైపు పార్లమెంట్ వైపు సీజేపీ చేపట్టిన ర్యాలీ హింసాత్మకంగా మారింది. నిరసనకారులతో జరిగిన ఘర్షణలో 118 మందికి పైగా



పోలీసులు గాయపడ్డారని దిల్లీ పోలీస్ అధికారులు తెలిపారు. "మేము పదేపదే చట్టపరమైన ఆదేశాలు, హెచ్చరికలు చేసినప్పటికీ నిరసనకారులు అక్కడి నుంచి వెళ్లడానికి నిరాకరించారు. పైగా రాళ్లు, ఇతర వస్తువులతో పోలీసులపై దాడి చేశారు. బారికేడ్లను దాటడానికి ప్రయత్నించారు. పోలీసు, ప్రభుత్వ వాహనాలను ధ్వంసం చేయడం, ప్రభుత్వ ఆస్తికి నష్టం కలిగించడం లాంటి చర్యలకు పాల్పడ్డారు. గాయపడిన వారిలో స్పెషల్ కమిషనర్ , జాయింట్ కమిషనర్ , అడిషనల్ కమిషనర్ డిప్యూటీ కమిషనర్ , అడిషనల్ డిప్యూటీ కమిషనర్ , అసిస్టెంట్ కమిషనర్ స్థాయి అధికారులతోపాటు పలువురు మహిళా పోలీసులు కూడా ఉన్నారు. ఈ ఘర్షణలో సుమారు 60 మంది నిరసనకారులు కూడా గాయపడినట్లు సమాచారం" అని దిల్లీ పోలీసులు చెప్పారు.

# ఉద్యమకారులకు న్యాయం చేసే విషయంలో ఆలస్యం చేయవద్దు

మొదటి పేజ తరువాయి

స్వతంత్ర సైనిక సమ్మాన్, హైదరాబాద్ లిబరేషన్ మూమెంట్ రూల్ పొజిషన్‌ను స్టడీ చేయాలని ఆ కమిటీకి సూచించారు. వాటిలో ఉన్న విధంగా ఉద్యమకారులకు ప్రయోజనం కలిగించాలని స్పష్టం చేశారు. కేకే కమిటీ అంటే కాలయాపన కమిటీ అనే భావన ఉంది.. అది తప్పని నిరూపించాలని ఆమె పేర్కొన్నారు. ఉద్యమకారుల కోసం బీఆర్ఎస్‌లో అంతర్గతంగా పోరాటం చేసి బలైన వ్యక్తిని తానని గుర్తు చేసుకున్నారు. తన సూచనలు, సలహాల ద్వారా ఉద్యమకారులకు కొంత మేలు జరిగిన తన జన్మ ధన్యమైనట్లేనని టీఆర్ఎస్ చీఫ్ కవిత తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించటం, గౌరవించటం కోసం కమిటీ ఏర్పాటు చేయటం సంతోషంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో ఉద్యమకారులకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. 1969 ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను కూడా ఇందులో చేర్చాలని గుర్తింపు కమిటీకి స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమంలో జైల్లో ఉన్న వారు, ఎఫ్ఐఆర్‌లు, ఛార్జిషీట్లు నమోదైన వాళ్ల విషయంలో ఆలస్యం చేయకుండా గుర్తించాలని వివరించారు. ప్రాపర్టీ లాస్, డిసబులిటీ, పోలీస్ అట్రాసిటీ అనుభవించిన వాళ్లను వెంటనే గుర్తించాలని పేర్కొన్నారు. పది సార్లు లాఠీ దెబ్బలు తిన్న వాళ్లకు కూడా వెంటనే గుర్తించాలని కవిత చెప్పారు. ఉద్యమంలో ఉద్యోగం పోయిన వాళ్లకు మేలు చేయాలని గవర్నమెంట్ ఆర్డర్ కూడా ఉందని గుర్తు చేశారు. కొన్ని చోట్ల ఉద్యమంలో పాల్గొన్న వాళ్ల డీలర్ షిప్‌లను రద్దు



చేయించారని తెలిపారు. వాళ్లందరి విషయంలో కమిటీ మానవతా దృక్పథంతో ఆలోచించాలని కోరుతున్నానని చెప్పారు. ఉద్యమకారులు ఎవరైనా చనిపోతే మొదటి ప్రయారిటీ వాళ్ల భార్య, లేదంటే వాళ్ల పిల్లలు, తల్లిదండ్రులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏ స్కీమ్ పెట్టిన సరే స్కామ్ అవుతుందని.. ఈ నేపథ్యంలో అలా జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని గుర్తింపు కమిటీకి కవిత సూచించారు. జార్ఖండ్‌లో ఉద్యమకారులకు వారి పిల్లలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 5 శాతం రిజర్వేషన్లు ఇస్తున్నారని పేర్కొన్నారు. అదే విధంగా అక్కడ పర్మినెంట్ కమిటీ ఉందని.. వీలు అయితే ఇక్కడ కూడా అలాంటిదే ఏర్పాటు చేయాలని అభిప్రాయపడ్డారు. గోవా, దాద్రా నగర్ హవేలి, బిహార్, యూపీ, మహారాష్ట్రల్లో ఉద్యమకారులకు పెన్షన్లు ఇస్తున్నారని వివరించారు. వాటిని అన్నింటిని స్టడీ చేస్తే సరిపోతుందని అన్నారు. రూల్ పొజిషన్, చట్టబద్ధత అంటూ సమయం వృథా చేయవద్దని గుర్తింపు కమిటీకి సూచించారు. ఈ సమావేశానికి జర్నలిస్టులు, డాక్టర్లు, న్యాయవాదులు తదితరులు హాజరయ్యారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం కోసం పోరాడిన ఉద్యమకారులను గుర్తించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఓ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి ఛైర్మన్‌గా కె. కేశవరావును నియమించింది.

## కాగజ్‌నగర్ ఇంటింటికీ హరితహారం మొక్కల పంపిణీ



ఆసిఫాబాద్ : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలంలోని వంజీరి గ్రామపంచాయతీ పరిధి మహాజన్‌గూడలో హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి ఆరు మొక్కలు పంపిణీ చేశారు. మొక్కలను నాటి సంరక్షించాలని గ్రామ సర్పంచ్ గౌత్రే లక్ష్మి ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ దొంగ్రే భారత్, గ్రామ కార్యదర్శి శ్వేతారాణి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## యాదాద్రి థర్మల్ ప్లాంట్ టెండర్ రద్దుకు
# పవర్ జేఏసీ నిరసన



కొమురం భీం : ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ డివిజన్ కార్యాలయం వద్ద మంగళవారం పవర్ జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగులు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలిపారు. యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలోని జెన్‌కో బొగ్గు బూడిద ప్లాంట్‌ను ప్రైవేట్ కాంట్రాక్టర్‌కు అప్పగించేందుకు జారీ చేసిన టెండర్ నోటిఫికేషన్‌ను వెంటనే రద్దు చేయాలని, వేతన సవరణ కమిటీని తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నిరసనలో జిల్లా చైర్మన్ పి. వెంకటేష్, కన్వీనర్ ఎం.జి. సతీష్, జనరల్ సెక్రటరీ ఇర్ఫాన్ అహ్మద్‌తో పాటు జేఏసీ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## భీమారం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సీపీ





మంచిర్యాల జిల్లా. : రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా భీమారం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి,విధులు నిర్వహిస్తున్న అధికారులు,సిబ్బంది పనితీరును సమీక్షించారు. అనంతరం స్టేషన్‌కు సంబంధించిన వివిధ రికార్డులను పరిశీలించారు.ఎస్ఐ, స్టేషన్ రైటర్, సీసీటీఎన్ఎస్ రైటర్లతో మాట్లాడి, ఆన్‌లైన్‌లో వివరాల నమోదు,రికార్డుల అప్‌లోడ్ ప్రక్రియపై ఆరా తీశారు.స్టేషన్ పరిధిలో తరచుగా నమోదవుతున్న నేరాలు,పరిధిలోని గ్రామాల పరిస్థితులు, శాంతిభద్రతల పరిస్థితి,స్టేషన్ నిర్వహణ తదితర అంశాలపై ఎస్ఐ రాజేందర్ ని అడిగి తెలుసుకున్నారు. 5ఎస్ విధానంలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, బాధితులకు,ప్రజలకు అందిస్తున్న సేవలపై ప్రత్యేకంగా ఆరా తీశారు.రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లు, నేరస్తుల ఇళ్లను తరచూ తనిఖీ చేయడంతో పాటు వారి కదలికలు, కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.అలాగే, తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్‌స్పాట్లను గుర్తించి,ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖలు, సంస్థలతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

## ఆశ్రమ పాఠశాలల్లో నాణ్యతపై రాజీ లేదు
### గిరిజన సంక్షేమ అధికారి జాదవ్ అంబాజీ



ఆసిఫాబాద్ : ఆసిఫాబాద్ జిల్లాలో గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య, పోషకాహారం, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జాదవ్ అంబాజీ స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన ప్రధానోపాధ్యాయులు, వసతి గృహ అధికారుల సమీక్షా సమావేశంలో మాట్లాడారు. కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని 52 ఆశ్రమ వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, పరిశుభ్రమైన వాతావరణం, భద్రత కల్పించాలని ఆదేశించారు. ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ అధికారులు హెడ్‌క్వార్టర్స్‌లోనే ఉంటూ విద్యార్థుల చదువు, ఆరోగ్యం, క్రమశిక్షణపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. హెచ్ఎఫ్ఎల్ఎన్, లీప్ కార్యక్రమాలను వంద శాతం అమలు చేయడంతో పాటు వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని తెలిపారు.జీసీసీ ద్వారా సరఫరా అయ్యే నిత్యావసర వస్తువుల నాణ్యతను తప్పనిసరిగా పరిశీలించాలని, నాసిరకం సరుకులను స్వీకరించవద్దని ఆదేశించారు. హాస్టళ్లలో పరిశుభ్రత, విద్యార్థుల ఆరోగ్యం, భద్రత విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పెళ్లి కావడం లేదని యువకుడి ఆత్మహత్య





మందమర్రి, : పెళ్లి కావడం లేదనే మనస్తాపంతో ఓ యువకుడు ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మందమర్రి పోలీస్‌స్టేషన్ పరిధిలోని అందుగులపేటలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.అందుగులపేటకు చెందిన కొమ్ము రాజు (32) ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. వివాహం కోసం ఎన్ని సంబంధాలు చూసినా కుదరకపోవడంతో కొంతకాలంగా మనస్తాపంతో ఉన్నాడు. మంగళవారం ఉదయం కుటుంబ సభ్యులు బయటకు వెళ్లిన సమయంలో ఇంట్లోకి వెళ్లి తలుపులు వేసుకున్నాడు. ఎంతసేపటికీ తలుపులు తీయకపోవడంతో కుటుంబ సభ్యులు కిటికీలోంచి చూడగా ఉరివేసుకుని కనిపించాడు. తలుపులు బద్దలుకొట్టి లోపలికి వెళ్లే సరికి రాజు మృతి చెంది ఉన్నాడు. మృతుడి తమ్ముడు కొమ్ము సాగర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## మందమర్రి ఏరియాలో
## ఘనంగా మొక్కల నాటే కార్యక్రమం




మందమర్రి : భారత ప్రభుత్వం చేపట్టిన 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమంలో భాగంగా సింగరేణి మందమర్రి ఏరియాలో మంగళవారం 'మాసివ్ ప్లాంటేషన్ డ్రైవ్' నిర్వహించారు. ఏరియా నర్సరీ ప్రాంగణంలో జీఎం ఎన్. రాధాకృష్ణ మొక్క నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు సింగరేణి ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి ఉద్యోగి మొక్క నాటి దాని సంరక్షణ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా ఒకేరోజు 500 మొక్కలు నాటారు. అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

# ఆసిఫాబాద్లో వ్యసనాల ముప్పు..

### యువత భవిష్యత్తుపై నల్లనీడ
### మద్యం, గంజాయి బారిన పడుతున్న గ్రామీణ యువత..
### దెబ్బతింటున్న కుటుంబాలు..
### పెరుగుతున్న సామాజిక సమస్యలు..
### మార్పు కోసం పెద్దల పిలుపు



ఆసిఫాబాద్ : కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఒకప్పుడు వ్యవసాయం, కష్టం, కుటుంబ బంధాలు, సంప్రదాయ విలువలకు ప్రతీకగా నిలిచిన గ్రామీణ జీవితం ఇప్పుడు కొత్త సవాళ్లను ఎదుర్కొంటోంది. ముఖ్యంగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని అనేక గ్రామాల్లో మద్యం, గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం పెరుగుతోందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ వ్యసనాలు కేవలం వ్యక్తిగత ఆరోగ్యాన్నే కాదు, కుటుంబ వ్యవస్థ, గ్రామీణ ఆర్థిక పరిస్థితి, మానవ సంబంధాలు, యువత భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని సామాజిక వేత్తలు, పెద్దలు అభిప్రాయపడుతున్నారు. గ్రామీణ యువతే దేశానికి వెన్నెముక. కానీ అదే యువతలో కొందరు వ్యసనాలకు బానిసలవుతూ జీవిత లక్ష్యాలను కోల్పోతున్న పరిస్థితి కనిపిస్తోందని పెద్దలు చెబుతున్నారు. ఉపాధి లేకపోవడం, చెడు స్నేహాలు, సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచన, వినోదాల పేరుతో మద్యం సేవించడం, మత్తు పదార్థాలపై ఆసక్తి పెరగడం వంటి అంశాలు ఈ పరిస్థితికి కారణాలుగా పేర్కొంటున్నారు.

### కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం

చిన్న వయసులోనే వివాహాలు చేసుకున్న కొందరు యువకులు కుటుంబ బాధ్యతలను విస్మరించి వ్యసనాలకు బానిసలవుతున్నారని గ్రామ పెద్దలు చెబుతున్నారు. సంపాదించిన డబ్బులో అధిక భాగం మద్యం, ఇతర మత్తు పదార్థాలకే ఖర్చు చేయడం వల్ల భార్య, పిల్లల పోషణ నిర్లక్ష్యానికి గురవుతోందని అంటున్నారు. దీంతో కుటుంబాల్లో కలహాలు, ఆర్థిక ఇబ్బందులు, అప్పులు, విడాకుల వరకు పరిస్థితులు వెళ్లే సందర్భాలు కూడా కనిపిస్తున్నాయని పేర్కొంటున్నారు. కొన్ని కుటుంబాల్లో పిల్లల చదువులు మధ్యలోనే ఆగిపోవడం, పోషకాహారం అందక ఆరోగ్య సమస్యలు తలెత్తడం, మహిళలు ఒంటరిగా కుటుంబ బాధ్యతలు మోయాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### గంజాయి గ్రామాలకు విస్తరణపై ఆందోళన

ఒకప్పుడు పట్టణాలకే పరిమితమైందని భావించిన గంజాయి వినియోగం ఇప్పుడు మారుమూల గ్రామాలకు కూడా చేరుతోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. కొందరు యువకులు క్షణికానందం కోసం ఈ మత్తుకు అలవాటు పడి తమ చదువు, ఉపాధి, ఆరోగ్యాన్ని కోల్పోతున్నారని పెద్దలు చెబుతున్నారు. మత్తులో తీసుకునే నిర్ణయాలు అనేకసార్లు ప్రమాదాలకు, నేరాలకు, కుటుంబ విభేదాలకు దారితీస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### రోడ్డు ప్రమాదాలు.. అకాల మరణాలు

మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. కొందరు యువకులు అకాల మరణాలకు గురికావడం, మరికొందరు తీవ్ర గాయాలతో జీవితాంతం ఇబ్బందులు పడడం జరుగుతోందని చెబుతున్నారు. కుటుంబ పెద్దను కోల్పోయిన తర్వాత భార్య, పిల్లలు ఆర్థికంగా, మానసికంగా తీవ్ర కష్టాలు ఎదుర్కొంటున్నారని పేర్కొంటున్నారు.

### కష్టపడే తత్వం తగ్గుతోందా?

గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం, కూలి పనులు, చిన్నచిన్న ఉపాధి అవకాశాలు ఉన్నప్పటికీ కొందరు యువకులు వాటిపై ఆసక్తి చూపకుండా కాలక్షేపానికే ఎక్కువ సమయం కేటాయిస్తున్నారని పెద్దలు అభిప్రాయపడుతున్నారు. మొబైల్ ఫోన్లు, సామాజిక మాధ్యమాలు, చెడు స్నేహాలు, రాత్రి వేళల విందులు, మద్యం పార్టీలతో సమయాన్ని వృథా చేసుకుంటున్నారని అంటున్నారు. కష్టపడి ఎదగాలనే ఆలోచన తగ్గిపోవడం సమాజానికి ప్రమాదకర సంకేతమని వారు హెచ్చరిస్తున్నారు.

### మానవ సంబంధాలకు తగ్గుతున్న ప్రాధాన్యం

ఒకప్పుడు గ్రామాల్లో పరస్పర సహకారం, బంధుత్వాలు, పెద్దలకు గౌరవం, చిన్నవారిపై ప్రేమ ఎక్కువగా ఉండేదని పెద్దలు గుర్తు చేస్తున్నారు. ప్రస్తుతం డబ్బు, వ్యక్తిగత ప్రయోజనాలకే ప్రాధాన్యం పెరుగుతుండడంతో మానవ సంబంధాల విలువ తగ్గుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ సభ్యులతో గడిపే సమయం తగ్గిపోవడం, తల్లిదండ్రుల మాట వినకపోవడం, సమాజం పట్ల బాధ్యత తగ్గడం కూడా వ్యసనాలకు పరోక్ష కారణాలుగా మారుతున్నాయని పేర్కొంటున్నారు.

### ఉపాధి, అవగాహనపై దృష్టి అవసరం

వ్యసనాలను నియంత్రించాలంటే కేవలం చట్టపరమైన చర్యలతో సరిపోదని సామాజిక వేత్తలు అభిప్రాయపడుతున్నారు. గ్రామీణ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ, స్వయం ఉపాధి అవకాశాలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, కెరీర్ మార్గదర్శకత్వం కల్పించాలని సూచిస్తున్నారు. పాఠశాలలు, కళాశాలలు, గ్రామపంచాయతీలు, పోలీసు శాఖ, వైద్య ఆరోగ్య శాఖలు సమన్వయంతో వ్యసనాల దుష్పరిణామాలపై నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై నిత్యం దృష్టి పెట్టడం, స్నేహితుల వర్గాన్ని తెలుసుకోవడం, మానసిక సమస్యలు ఉంటే సకాలంలో సలహాలు అందించడం కూడా ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు.

### మార్పు కుటుంబం నుంచే ప్రారంభం కావాలి

వ్యసనాలు వ్యక్తిని మాత్రమే కాదు కుటుంబాన్ని, సమాజాన్ని, భవిష్యత్ తరాలను కూడా ప్రభావితం చేస్తాయని పెద్దలు హెచ్చరిస్తున్నారు. మద్యం, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి కష్టపడి పనిచేసే తత్వాన్ని అలవర్చుకోవాలని, కుటుంబ బాధ్యతలను గుర్తించాలని, మానవ సంబంధాలు, సంస్కృతి, సంప్రదాయ విలువలను కాపాడుకోవాలని వారు పిలుపునిస్తున్నారు. నేటి యువత చేతుల్లోనే రేపటి సమాజం ఉంది. క్షణికానందం కోసం జీవితాన్ని నాశనం చేసుకోవడం కాకుండా, బాధ్యతాయుతమైన జీవన విధానాన్ని ఎంచుకుంటేనే కుటుంబం బాగుపడుతుంది.. గ్రామం అభివృద్ధి చెందుతుంది.. సమాజం ఆరోగ్యకరమైన దిశగా ముందుకు సాగుతుంది.

# ఇందారం గనుల్లో హెచ్ఎంఎస్ నల్ల బ్యాడ్జీలతో నిరసన



జైపూర్ : మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని ఇందారం సింగరేణి గనులలో మంగళవారం హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఇటీవల నిర్వహించిన మెడికల్ బోర్డులో కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగినందుకు నిరసనగా హెచ్ఎంఎస్ గౌరవ అధ్యక్షురాలు టిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క పిలుపుమేరకు హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి సారథ్యంలో మంగళవారం ఇందారం వన్ఎ,ఇందారం ఓసిపి గనుల వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు తిప్పారపు సారయ్య మాట్లాడుతూ.. గత 30 నెలల కాలంగా సింగరేణిలో మెడికల్ బోర్డు నిర్వహించకపోవడం వల్ల సుమారు 2000 మంది దరఖాస్తు చేసుకున్న కార్మికులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారన్నారు.సర్వీసు కాలము పూర్తి కావస్తుండడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని,ఈ నేపథ్యంలో మొదటి విడత బాయి బాటకు వచ్చిన కల్వకుంట్ల కవితక్కను కలిసి ఏడుస్తూ తమ బాధలు వెల్లడించారని పేర్కొన్నారు.స్పందించిన కవితక్క మెడికల్ బోర్డును జూలై 20వ తారీకు లోపు నిర్వహించకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని సింగరేణి యాజమాన్యాన్ని హెచ్చరించడం జరిగిందన్నారు.దీంతో దిగివచ్చిన సింగరేణి యాజమాన్యం మెడికల్ బోర్డును నిర్వహిస్తున్నట్లు అట్టహాసంగా ప్రకటించి కేవలం 120 మంది కార్మికులను మాత్రమే మెడికల్ బోర్డు కు పిలిచి కేవలం 24 మందిని మాత్రమే మెడికల్ అన్ఫిట్ చేయడం జరిగిందని,దీనివల్ల దరఖాస్తు చేసుకున్న 2000 మంది కార్మికులకు అన్యాయం జరుగుతుంది కాబట్టి సింగరేణి యాజమాన్యం దరఖాస్తు చేసుకున్న ప్రతి కార్మికుడిని మెడికల్ అన్ఫిట్ చేసి వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని హెచ్ఎంఎస్ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు.గత 30 నెలల కాలంగా మెడికల్ బోర్డును నిర్వహించడంలో ఏఐటీయూసీ,ఐఎన్టియుసి సంఘాలు విఫలం చెందాయని,ప్రభుత్వం కూడా కార్మికులకు మొండి చేయి చూపిస్తూ వచ్చిందని,ఇప్పటికైనా పాత పద్ధతిలో మెడికల్ బోర్డులు నెలలో రెండు సార్లు నిర్వహించాలని,దరఖాస్తు చేసుకున్న ప్రతి కార్మికుల్ని అన్ఫిట్ చేయనట్లయితే కవితక్క ఆమరణ నిరాహార దీక్ష చేయడం తప్పదని ధ్వజమెత్తారు.ఈ విషయంలో 30 నెలలుగా సింగరేణిలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలుగా ఉన్న ఏఐటీయూసీ ఐఎన్టియుసి సంఘాలను గనుల వద్ద నిలదీయాలని,హెచ్ఎంఎస్ పక్షాన పిలుపునిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు తిప్పారపు సారయ్య,ఏరియా వైస్ ప్రెసిడెంట్ అనిల్ రెడ్డి,సెంట్రల్ ఉపాధ్యక్షులు మీస కొమురయ్య,దుర్గం లక్ష్మణ్,పులి రాజేందర్,ఎస్కే వలి,తన్వీర్,కండె సమ్మన్న,దస్తగిరి,రెహమాన్,కొట్టే సురేష్ కొల్లూరు శ్రీను,కార్మికులు పాల్గొన్నారు.

# సరిహద్దుల్లో యథేచ్ఛగా జీవాల రవాణా.. కబేలాలకు మూగజీవాలు!

### అడ్మిన్లతో దళారుల సైలెంట్ నెట్‌వర్క్‌లి
### రాత్రి వేళల్లో రహస్య రవాణా.. కాగజ్‌నగర్ టూ
### కరీంనగర్, హైదరాబాద్ !
### కాగితాలకే పరిమితమైన నిబంధనలు..
### మౌనం వహిస్తున్న అధికారులు



సరిహద్దుల్లో యథేచ్ఛగా జీవాల రవాణా.. అధికారుల నిర్లక్ష్యం! ● దళారుల నెట్‌వర్క్, కబేలాలకు మూగజీవాలు! ● రాత్రి వేళల్లో చీకటి దందా!

కాగజ్‌నగర్ : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సరిహద్దు కేంద్రంగా మూగజీవాల అక్రమ రవాణా దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా విలసిల్లుతోంది. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా అక్రమ పశు రవాణా వ్యాపారం ఒక 'డార్క్ నెట్‌వర్క్'లా విస్తరించింది.రాత్రి పగలు తేడా లేకుండా వేల సంఖ్యలో జీవాలను కబేలాలకు తరలిస్తూ దళారులు లంబోదరంగా సొమ్ము చేసుకుంటున్నారు. పోలీసులు,తనిఖీ అధికారుల కళ్ళు కప్పి,ఆరితేరిన ఏజెంట్లతో ఈ చీకటి దందాను నడిపిస్తున్నారు.

### సరిహద్దులు దాటుతున్న అక్రమ 'సంత'

జిల్లాలోని వాంకిడి, జైనూర్, కౌటాల సంతలతో పాటు మహారాష్ట్ర సరిహద్దుల్లోని గోయంగం వారసంతల నుంచి దళారులు భారీగా పశువులను కొనుగోలు చేస్తున్నారు. మహారాష్ట్ర-తెలంగాణ సరిహద్దుగా ఉన్న ప్రాణహిత నది గుండా,అటవీ మార్గాల ద్వారా వీటిని రహస్యంగా సరిహద్దు దాటిస్తున్నారు. చివరికి కౌటాల, చింతలమానేపల్లి మీదుగా మంచిర్యాల, కరీంనగర్, హైదరాబాద్‌లోని కబేలాలకు చేరవేస్తున్నారు. ఇటీవల ఆసిఫాబాద్ పరిసర ప్రాంతాల్లో మేతకు వెళ్లిన పశువులను సైతం దొంగిలించి,అర్ధరాత్రి చెట్లకు కట్టేసి ఆపై వాహనాల్లో రవాణా చేస్తున్న దారుణాలు వెలుగులోకి వచ్చాయి.

### నెట్‌వర్క్ స్పెషలిస్టులు.. సమాచార వ్యవస్థ

ఈ అక్రమ రవాణా వెనుక ఒక పక్కా వ్యూహం ఉంది. సిర్పూర్ నుంచి కాగజ్‌నగర్,రెబ్బెన నుంచి మంచిర్యాల జిల్లా సరిహద్దు దాటే వరకు దళారులు ప్రత్యేకంగా ఏజెంట్లను ఏర్పాటు చేసుకున్నారు. రోడ్లపై పోలీసుల తనిఖీలు,చెక్‌పోస్టుల వద్ద పరిస్థితులపై ఏజెంట్లు ఎప్పటికప్పుడు వాహనాల డ్రైవర్లకు ముందస్తు సమాచారం అందిస్తున్నారు. ఈ అక్రమ రవాణా ముఠాతో కాగజ్‌నగర్‌కు చెందిన కొందరు కీలక వ్యక్తులకు సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది.ఇప్పటికే మహారాష్ట్రలోని పలు పోలీస్ స్టేషన్లలో కాగజ్‌నగర్ వాసులపై కేసులు కూడా నమోదయ్యాయి. ఈ దందా వెనుక కొందరు స్థానిక నాయకులు, వ్యాపారుల హస్తం ఉండటంతో, స్థానిక యువత ఎవరైనా అడ్డుకుంటే బెదిరింపులకు దిగడం లేదా భారీగా డబ్బులు ఆశ చూపి నోళ్లు మూయించడం పరిపాటిగా మారింది.

### క్రూరత్వానికి పరాకాష్ట: ' బొలెరో ' ఘటన

రవాణా పేరిట మూగజీవాలపై జరుగుతున్న అమానుషానికి ఇటీవల చింతలమానేపల్లి మండలం గూడెం చెక్‌పోస్ట్ వద్ద జరిగిన ఘటనే నిదర్శనం. తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దు గూడెం చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు తనిఖీలు చేయగా 3 బొలెరో వాహనాలు చిక్కాయి. వీటిలో మొత్తం 42 పశువులను (లేగ దూడలు, ఆవులు, ఎద్దు) అత్యంత క్రూరంగా కుక్కి, పైన పాలిథిన్ కవర్లు కట్టి తరలిస్తున్నారు.గాలి ఆడక ఊపిరాడకుండా పోయి ఏకంగా 10 మూగజీవాలు అక్కడికక్కడే మృత్యువాత పడ్డాయి. పోలీసులను చూసి డ్రైవర్లు వాహనాలను వదిలేసి పరారయ్యారు.

### గాడితప్పిన నిబంధనలు!

చట్టప్రకారం పశువుల రవాణాకు కఠిన నిబంధనలు ఉన్నప్పటికీ, వాటిని ఎవరూ పట్టించుకోవడం లేదు.అనుమతి లేనిదే ఒక రాష్ట్రం నుంచి మరొక రాష్ట్రానికి పశువులను తరలించరాదు. సంతల్లో కొనుగోలు చేస్తే సరైన అనుమతి పత్రాలు, బిల్లులు ఉండాలి.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక వ్యాన్‌లో గరిష్టంగా 6 పశువులను మాత్రమే తరలించాలి.రవాణా వాహనాల్లో పశువులకు సరిపడా మేత, తాగునీరు తప్పనిసరిగా ఉండాలి. కానీ, క్షేత్రస్థాయిలో ప్రయాణీకుల వాహనాలు, గూడ్స్ వ్యాన్లలో పదుల సంఖ్యలో జీవాలను కట్టేసి రవాణా చేస్తున్నారు. అధికారుల కళ్లముందే ఈ దందా సాగుతున్నా.కొందరు అధికారులు కన్నెత్తి చూడకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. జిల్లా సరిహద్దుల్లో తనిఖీలను మరింత తీవ్రతరం చేయాల్సిన అవసరం ఉంది. చెక్‌పోస్టుల వద్ద నిఘా పెంచి, దళారులపై, వారికి సహకరిస్తున్న రాజకీయ అండదండలు ఉన్నవారిపై కఠినమైన పి.డి చట్టాల కింద కేసులు నమోదు చేయాలని పశుప్రేమికులు, స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఎస్టిపిపి లో ఘనంగా హరితహారం



జైపూర్, : బొగ్గు మంత్రిత్వ శాఖ మరియు దాని అనుబంధ సంస్థ కోల్ కంట్రోలర్ ఆర్గనైజేషన్ వారి ఆదేశాల మేరకు సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ ) దిశా నిర్దేశంలో మంగళవారం జైపూర్ మండల కేంద్రంలోని సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో మెగా ప్లాంటేషన్ ప్రోగ్రాం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డైరెక్టర్ (పిపి) కె.వెంకటేశ్వర్లు హాజరయ్యారు.ఈ సందర్భంగా డైరెక్టర్ కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ భూమి నుండి బొగ్గు తీయడమే కాకుండా విద్యుత్ ఉత్పత్తి చేస్తు దేశ,రాష్ట్ర అవసరాలకి బొగ్గు,విద్యుత్ సరఫరా చేస్తూ దేశ,రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు.పర్యావరణానికి బొగ్గు ఆధారిత విద్యుత్ కేంద్రాల వల్ల జరిగే నష్టాన్ని తగ్గించడం కోసం పర్యావరణహిత చర్యగా ఏటా సింగరేణి సంస్థ తమ పని ప్రదేశాలలో మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని తెలిపారు.దీనిలో భాగంగా మెగా ప్లాంటేషన్ ప్రోగ్రాం నిర్వహించబడిందని అన్నారు.ఈ ప్రక్రియ ద్వారా పర్యావరణము ఏంతో కొంత సమతుల్యం గావించబడుతున్నదన్నారు.అనంతరం డైరెక్టర్,వివిధ అధికారులు,ఉద్యోగులు పెద్ద మొత్తంలో మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్లాంటు ఈడి సిహెచ్.చిరంజీవి,జీఎం ఎస్టిపిపి ఎం.నరసింహ రావు,జీఎం(పిసిఎస్) మదన్ మోహన్,ఎజిఎం (ఈ&ఎం) సూర్యనారాయణ రాజు,ఎజిఎం(ఓ&ఎం) వివి.సుధాకర్ రెడ్డి,ఎజిఎం (ఫైనాన్స్) బి.శ్రీధర్,ఏఐటియుసి ఫిట్ సెక్రటరీ సత్యనారాయణ,సిఎంఓఎఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ డి.పంతులా, 1×800ఎండబ్ల్యూ ప్లాంట్ కోఆర్డినేటర్ ఎం.వి.వేణుగోపాల్,డిజిఎం (ఎన్విరాన్మెంట్) వాసుదేవ మూర్తి,పర్సనల్ విభాగాధిపతి ఎస్వి.రాజేశ్వర్ రావు,మేనేజర్ ఫారెస్ట్ చంద్రమణి,ఇతర అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## భీమారం గ్రామం లంబాడి తండాలో
## పోలీసుల ఆధ్వర్యంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్



మంచిర్యాల జిల్లా.: రామగుండం పోలీస్ కమిషనరేట్ గౌరవ కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, ఆదేశాల మేరకు, డీసీపీ మంచిర్యాల ఎ. భాస్కర్, జైపూర్ ఏసీపీ ఎ. వెంకటేశ్వర్ సూచనలతో, జైపూర్ సీఐ కె. నవీన్ కుమార్ ఆధ్వర్యంలో భీమారం గ్రామం లంబాడి తండాలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానాస్పద వ్యక్తులను విచారించడంతో పాటు ఇళ్లలో, పరిసర ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. వాహనాల తనిఖీల్లో భాగంగా సరైన పత్రాలు, నంబర్ ప్లేట్ లేని 45 వాహనాలను సీజ్ చేశారు. అలాగే ప్రభుత్వం నిషేధించిన గుడుంబాను స్వాధీనం చేసుకుని సంబంధిత కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా సీఐ కె. నవీన్ కుమార్ మాట్లాడుతూ, తల్లిదండ్రులు తమ పిల్లలపై నిరంతరం నిఘా ఉంచి గంజాయి, మద్యం తదితర మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా చూడాలని సూచించారు. అలాగే యువత ఆన్‌లైన్ గేమింగ్‌కు బానిస కాకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసైన వారిని డీ-అడిక్షన్ సెంటర్లకు పంపించి చికిత్స ద్వారా సాధారణ జీవితంలోకి తీసుకురావచ్చని పేర్కొన్నారు.



అదేవిధంగా సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఇంటి వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల నేరాల నియంత్రణతో పాటు నేరస్థులను గుర్తించడంలో ఎంతో ఉపయోగపడుతుందని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జైపూర్ ఎస్ఐ భూమేష్, భీమారం ఎస్ఐ ఎ. రాజేందర్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీఈఓల సహాయ నిరాకరణ రెండవ రోజు కొనసాగిన ఉద్యమం



పుట్టపర్తి : రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఎంపీఈఓల సహాయ నిరాకరణ ఉద్యమంలో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంలోని పుట్టపర్తి జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. గత 12 సంవత్సరాలుగా కేవలం రూ.12,000 వేతనం, రూ.3,000 ప్రోత్సాహకంతో విధులు నిర్వహిస్తున్న ఎంపీఈఓలకు సమాన పనికి సమాన వేతనం ప్రాతిపదికన నెలకు రూ.35,000 వేతనం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించాలని, మంజూరు కాని పోస్టులను మంజూరైన పోస్టులుగా మార్చాలని, ఆరోగ్య భద్రత కార్డులు, ప్రమాద బీమా, మహిళా ఉద్యోగినులకు శిశు సంరక్షణ సెలవులు వంటి సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. గత నాలుగు నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వెంటనే పునరుద్ధరణ ప్రక్రియను పూర్తి చేసి పెండింగ్‌లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా ఎంపీఈఓల సంఘం జిల్లా అధ్యక్షుడు కె. రవికుమార్, ఉపాధ్యక్షుడు చెన్న నాయక్, గౌరవ అధ్యక్షుడు జాఫర్, శామీర్, కార్యనిర్వాహక కార్యదర్శులు గంగరాజు, రాజేష్, రామ్మోహన్ రెడ్డి, ఏ. నాగరాజు, జిల్లాలోని ఎంపీఈఓలు పాల్గొన్నారు.

# జస్ట్.. 5 నిమిషాల ఛార్జ్‌తో 800 కిలోమీటర్ల మైలేజ్.. ఈ కారు ఫీచర్స్ తెలిస్తే నోరెళ్లబెడతారు..



ఎలక్ట్రిక్ వాహనం అంటే ఛార్జింగ్ కావడానికి గంటల సమయం పడుతుందని అనుకుంటున్నారా..? అయితే ఇది మీ కోసమే.. చైనా ఈవీ దిగ్గజం బీవైడీ, ప్రపంచం నివ్వెరపోయే సాంకేతికతతో ముందుకు వచ్చింది. కేవలం ఐదు నిమిషాల ఛార్జింగ్‌తో వందల కిలోమీటర్లు ప్రయాణించేసరికొత్త డెంజా ౹9 మార్కెట్లోకి వస్తోంది. పెట్రోల్ కొట్టించినంత వేగంగా బ్యాటరీ నిండిపోయే ఈ అద్భుతం గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. ఈ మధ్యకాలంలో ఎలక్ట్రిక్ వాహనాలు వాడేవారి సంఖ్య అంతకంతకూ పెరిగిపోతుంది. అయితే ఎలక్ట్రిక్ అనగానే అందరికీ గుర్తొచ్చే ప్రధాన సమస్య ఛార్జింగ్ సమయం. ఈ అడ్డంకిని అధిగమిస్తూ చైనాకు చెందిన ప్రముఖ ఈవీ దిగ్గజం బీవైడీ ఒక సంచలన ప్రకటన చేసింది. తన ప్రీమియం సబ్-బ్రాండ్ అయిన డెంజా నుంచి రాబోతున్న ౹9 +u మోడల్‌తో ఛార్జింగ్ వేగంలో కొత్త చరిత్ర సృష్టించబోతోంది. వచ్చే నెలలో ఐరోపా మార్కెట్లో ఈ కారును విడుదల చేసేందుకు సంస్థ సర్వం సిద్ధం చేసింది.

**మెరుపు వేగంతో ఫ్లాష్ ఛార్జింగ్**

సాధారణంగా ఈవీ బ్యాటరీ ఛార్జ్ అవ్వడానికి గంటల సమయం పడుతుంది. కానీ డెంజా౹9 లో ప్రవేశపెట్టిన సరికొత్త ఫ్లాష్ ఛార్జింగ్ సాంకేతికతతో కేవలం 5 నిమిషాల్లోనే 10శాతం నుండి 70శాతం వరకు బ్యాటరీని నింపవచ్చు. ఇది పెట్రోల్ బంకులో ఇంధనం నింపే సమయంతో దాదాపు సమానం. అత్యంత కఠినమైన వాతావరణ పరిస్థితుల్లోనూ ఈ కారు అద్భుత పనితీరు కనబరుస్తుంది. 30 డిగ్రీల సెల్సియస్ వంటి గడ్డకట్టే చలిలో కూడా కేవలం 12 నిమిషాల్లో 20శాతం నుండి 97శాతం వరకు ఛార్జింగ్ పూర్తవుతుందని సంస్థ వెల్లడించింది.

**ఒక్కసారి ఛార్జ్ చేస్తే 800 కిలోమీటర్లు**

ఈ కారు కేవలం ఛార్జింగ్ వేగంలోనే కాదు, ప్రయాణ దూరంలోనూ రికార్డులు సృష్టిస్తోంది. పూర్తి స్థాయిలో ఛార్జింగ్ చేస్తే సుమారు 800 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చు. ఈ కారులో మూడు మోటార్ల వ్యవస్థను ఉపయోగించారు. ఇది దాదాపు 1,000 హార్స్‌పవర్ సామర్థ్యాన్ని అందిస్తూ కారును అత్యంత వేగంగా అంటే 100 ౖఎజూష్ట్ర కేవలం 3 సెకన్లలోనే అందుకుంటుంది.

**ఐరోపా మార్కెట్ లక్ష్యంగా..**

ప్రస్తుతం చైనాలో మంచి గుర్తింపు పొందిన డెంజా బ్రాండ్‌ను, ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో ముఖ్యంగా ఐరోపాలోని లగ్జరీ కార్ల మార్కెట్లోకి బీవైడీ తీసుకెళ్తోంది. పోర్షే టైకాన్ వంటి లగ్జరీ స్పోర్ట్స్ కార్లకు ఇది గట్టి పోటీనిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ కారు ధర మరియు పూర్తి ఫీచర్లను వచ్చే నెలలో జరిగే లాంచ్ ఈవెంట్‌లో అధికారికంగా ప్రకటించనున్నారు.

**ముఖ్య విశేషాలు:**

మోడల్: డెంజా Z9 GT (Denza Z9 GT)
టెక్నాలజీ: 800V హై-వోల్టేజ్ ప్లాట్‌ఫామ్ & ఫ్లాష్ ఛార్జింగ్.
రేంజ్: 800 కి.మీ.
ప్రత్యేకత: మైనస్ డిగ్రీల ఉష్ణోగ్రత వద్ద కూడా వేగవంతమైన ఛార్జింగ్.

## ఇదేంది మావా ఇంత తక్కువనా.. కేవలం రోజుకు రూ.6కే 365 రోజుల వ్యాలిడిటీ.. అన్ని బెనిఫిట్స్!




మీరు ఎయిర్‌టెల్ సిమ్ వాడుతారా? అయితే మీకో గుడ్‌న్యూస్ ఉంది. ఎయిర్‌టెల్ తన వినియోగదారులకు అద్భుతమైన రీఛార్జ్ ప్లాన్‌ను తీసుకువచ్చింది. అది కూడా చాలా చౌకైన ప్లాన్. కేవలం రోజుకు 6 రూపాయలతోనే ఏడాది పాటు వ్యాలిడిటీ అందిస్తోంది. ఇందులో డేటా, కాల్స్, ఎస్ఎంఎస్‌లు అన్ని ఉన్నాయి.. మీరు మీ మొబైల్‌ను తరచుగా రీఛార్జ్ చేసుకోవడంలో అలసిపోతే మీకు ఒక శుభవార్త ఉంది. ఎయిర్‌టెల్ తన వినియోగదారులకు 365 రోజులు (ఒక సంవత్సరం) చెల్లుబాటుతో ఒక ప్లాన్‌ను అందిస్తుంది. ప్రత్యేకత ఏమిటంటే ఈ ప్లాన్ ధర రూ.2,500 కంటే తక్కువ. ఇది గొప్ప బడ్జెట్ ప్లాన్‌గా నిలిచింది. వినియోగదారులు అపరిమిత కాలింగ్, ౨మీా, డేటా ప్రయోజనాలను పొందుతారు. ఎయిర్‌టెల్ అందించే చౌకైన రెండు ఏడాది పాటు వ్యాలిడిటీ అందించే ప్లాన్‌ల గురించి తెలుసుకుందాం.

**రూ.2,249 ప్లాన్:**

ఎయిర్‌టెల్ రూ.2,249 ప్రీపెయిడ్ ప్లాన్ తక్కువ ధరకు ఎక్కువ చెల్లుబాటు కోరుకునే వినియోగదారుల కోసం రూపొందించింది. ఈ ప్లాన్ పూర్తి 365 రోజుల సర్వీస్ చెల్లుబాటును అందిస్తుంది. అదనంగా ఇది అపరిమిత వాయిస్ కాలింగ్‌ను అందిస్తుంది. అంటే మీరు ఏడాది పొడవునా ఏ నెట్‌వర్క్‌కైనా ఎటువంటి అదనపు ఛార్జీలు లేకుండా కాల్స్ చేయవచ్చు. అదనంగా ఈ ప్లాన్ మొత్తం 30+దీ హై-స్పీడ్ డేటాను అందిస్తుంది. ఈ డేటా ఏడాది పొడవునా చెల్లుతుంది. వినియోగదారులు అవసరమైనప్పుడు దీన్ని ఉపయోగించుకునేలా చేస్తుంది. ఇది మొత్తం 3,600 ౨మీలను కూడా అందిస్తుంది. మీరు ఈ ప్లాన్ రోజువారీ ఖర్చును లెక్కిస్తే, దీనికి రోజుకు రూ.6 ఖర్చవుతుంది.

**ఈ ప్లాన్‌తో అదనపు ప్రయోజనాలు:**

ఈ వార్షిక ప్లాన్ తో ఎయిర్ టెల్ అదనపు డిజిటల్ ప్రయోజనాలను కూడా అందిస్తుంది. వినియోగదారులు ఎయిర్ టెల్ ఎక్స్ స్ట్రీమ్ ప్లే యాక్సెస్ పొందుతారు. ఇది వివిధ రకాల వినోద కంటెంట్ ను వీక్షించడానికి వీలు కల్పిస్తుంది. అదనంగా ఈ ప్లాన్ లో అడోబ్ ఎక్స్ ప్రెస్ ప్రీమియం సబ్ స్క్రిప్షన్ కూడా ఉంటుంది. దీని ధర సుమారు రూ.4,000 ఉంటుందని అంచనా. ఇది వినియోగదారులు ఫోటో ఎడిటింగ్, డిజైనింగ్ వంటి పనులను నిర్వహించడానికి అనుమతిస్తుంది.

**సరసమైన వార్షిక ప్లాన్ రూ.1849:**

ఎయిర్‌టెల్ రూ.1849 ధరకు వార్షిక ప్లాన్‌ను అందిస్తుంది. ఇది రూ. 2249 ప్లాన్ కంటే చౌకైనది. ఈ ప్లాన్ 365 రోజుల చెల్లుబాటు, అపరిమిత కాలింగ్‌ను కూడా అందిస్తుంది. ఇది మొత్తం 3600 ౨మీలను కూడా అందిస్తుంది. అయితే ఈ ప్లాన్ డేటాను అందించదు. అందుకే ఇది కాలింగ్ ప్రయోజనాలకు మాత్రమే సరిపోతుంది. ఈ ప్లాన్‌లో అడోబ్ ఎక్స్‌ప్రెస్ ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ కూడా ఉంటుంది.

## ఓడిసి ఎంఈఓ 1 గా చంద్రశేఖర్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ

## శుభాకాంక్షలు తెలిపిన డిటిఎఫ్




ఓ డి చెరువు : ఓ డి సి మండల నూతన మండల విద్యాశాఖ అధికారి1గా ముక్తాపురం చంద్రశేఖర్ రెడ్డి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టుబడి గౌస్ లాజమ్, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకట చలమయ్య మండల ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ నాయక్ లు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఎకరాకు రూ.19 లక్షల పరిహారం





యాడికి : యాడికి మండలంలోని చింతలాయపల్లె, కుందనకోట గ్రామాల పరిధిలో ప్రతిపాదిత 950 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు కోసం సేకరిస్తున్న పట్టా భూములకు ఎకరాకు రూ.19 లక్షల పరిహారం చెల్లించేందుకు రైతులు అంగీకారం తెలిపారు. చింతలాయపల్లి సమీపంలోని శ్రీ కొత్త వెంకటరాయుని స్వామి ఆలయంలో మంగళవారం జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్ అధ్యక్షతన రైతులు, భూ యజమానులతో సమావేశం నిర్వహించారు. ప్రాజెక్టుకు అవసరమైన సుమారు 398 ఎకరాల భూమికి ప్రభుత్వం ప్రతిపాదించిన ధరపై చర్చించి రైతులు సమ్మతి తెలపడంతో భూసేకరణ ప్రక్రియకు ముందడుగు పడింది.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్ మాట్లాడుతూ భూసేకరణను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించి రైతులకు పరిహారం త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మరోవైపు రైతులు కూడా పరిహారం ఆలస్యం కాకుండా త్వరగా చెల్లించి భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో గుంతకల్ ఆర్డీవో శ్రీనివాసులు, యాడికి తహసీల్దార్ ప్రతాప్ రెడ్డి, ఏపీ జెన్‌కో అధికారులు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, టీడీపీ సీనియర్ నాయకుడు గొర్తి రుద్రమనాయుడు, రెవెన్యూ అధికారులు, ప్రాజెక్టు ప్రతినిధులు, సంబంధిత గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## పత్తి సాగుపై రైతులకు అవగాహన, పంట బీమా నమోదు తప్పనిసరి



యాడికి : ఎల్నినో ప్రభావంతో పత్తి పంటను సంరక్షించుకునే మార్గాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు యాడికి మండలంలోని కొట్టాలపల్లి గ్రామంలో ఆత్మ ఆధ్వర్యంలో మంగళవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఎండల కారణంగా పత్తి పంట బెట్టకు గురైతే లీటరు నీటికి 20 గ్రాముల యూరియా కలిపి పిచికారీ చేయడం వల్ల పంట కోలుకునే అవకాశం ఉంటుందని వ్యవసాయ అధికారులు వివరించారు.పూత దశలో గులాబీ రంగు పురుగు నివారణకు లీటరు నీటికి 2 గ్రాముల ఇమమెక్టిన్ బెంజోయేట్, రసం పీల్చే పురుగుల నియంత్రణకు 2 మిల్లీలీటర్ల ఇమిడాక్లోప్రిడ్ పిచికారీ చేయాలని సూచించారు. సరైన సమయంలో నివారణ చర్యలు చేపట్టకపోతే దిగుబడిపై తీవ్ర ప్రభావం పడే అవకాశముందని హెచ్చరించారు.పత్తి పంటకు వాతావరణ ఆధారిత పంటల బీమా నమోదు ఈ నెల 31వ తేదీతో ముగియనున్నందున రైతులందరూ తప్పనిసరిగా బీమా చేయించుకోవాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా, గ్రామ వ్యవసాయ అధికారి రమేష్, ఆత్మ బీటీఎం లావణ్యతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## కియా నుంచి ఆటోమేటిక్ వేరియంట్.. ధర కేవలం రూ.10 లక్షలలోపే..!




2026 ఈ కారు అతిపెద్ద హైలైట్ ఏమిటంటే ఇది 6-స్పీడ్ టార్క్ కన్వర్టర్ ఆటోమేటిక్‌తో జత చేసిన 1.5-లీటర్ డీజిల్ ఇంజిన్‌తో వస్తుంది. ఈ వేరియంట్ ధరలు రూ.9.77 లక్షల (ఎక్స్-షోరూమ్) నుండి ప్రారంభమవుతాయి. 7-స్పీడ్ డ్యూయల్-క్లచ్ ట్రాన్స్‌మిషన్‌తో.. 2026 ఖఋ ౨శీఅవ్: కియా ఇండియా 2026 మోడల్ సంవత్సరపు కియా సోనెట్‌ను అప్‌డేట్ చేసింది. దాని మొత్తం శ్రేణిలో ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌ల లభ్యతను విస్తరించింది. ఈ అప్‌డేట్‌తో కాంపాక్ట్ ౨ఖఎ ఇప్పుడు డీజిల్ ఆటోమేటిక్, టర్బో పెట్రోల్ డ్యూయల్-క్లచ్ ఆటోమేటిక్ ఆప్షన్‌లలో అందుబాటులో ఉంది. దీని ధర రూ.10 లక్షల (ఎక్స్-షోరూమ్) కంటే తక్కువ. దీని వల్ల ఈ విభాగంలో కస్టమర్‌లు ఆటోమేటిక్ కారును కొనుగోలు చేయడం సులభతరం అయింది.

**2026 కియా సోనెట్ ఏఎంటి ధర:**

ఈ కారు అతిపెద్ద హైలైట్ ఏమిటంటే ఇది 6-స్పీడ్ టార్క్ కన్వర్టర్ ఆటోమేటిక్‌తో జత చేసిన 1.5-లీటర్ డీజిల్ ఇంజిన్‌తో వస్తుంది. ఈ వేరియంట్ ధరలు రూ.9.77 లక్షల (ఎక్స్-షోరూమ్) నుండి ప్రారంభమవుతాయి. 7-స్పీడ్ డ్యూయల్-క్లచ్ ట్రాన్స్‌మిషన్‌తో జత చేయబడిన 1.0-లీటర్ టర్బోచార్జ్ పెట్రోల్ ఇంజిన్ రూ.9.89 లక్షల (ఎక్స్-షోరూమ్) నుండి ప్రారంభమవుతుంది. డీజిల్ ఆటోమేటిక్స్ లభ్యతను కంపెనీ మరింత విస్తరించింది. వాటిని HTE(O), HTK(O), HTK+, HTK+(O) ఎంపికలలో అందిస్తోంది. టర్బో-పెట్రోల్ ఐఝ ఇప్పుడు HTK(O), HTK+(O) గ్రేడ్‌లలో అందుబాటులో ఉంది. ఈ సమగ్ర శ్రేణి కొనుగోలుదారులు వేర్వేరు ధరల వద్ద ఆటోమేటిక్ వేరియంట్‌లను ఎంచుకోవడానికి అనుమతిస్తుంది. పట్టణ డ్రైవింగ్ పరిస్థితులు నిరంతరం మారుతున్నందున ఆటోమేటిక్ ఎంపికల సంఖ్యను విస్తరించాలనే నిర్ణయం వచ్చింది. ఇది వినియోగదారులను మాన్యువల్ గేర్‌బాక్స్‌లను వదిలి రోజువారీ ఉపయోగంలో ఎక్కువ సౌలభ్యాన్ని అందించే ట్రాన్స్‌మిషన్‌లను ఎంచుకోవడానికి ప్రేరేపిస్తోంది. మాన్యువల్ గేర్ షిఫ్టింగ్ శ్రమ లేకుండా తక్కువ-ముగింపు టార్క్, మెరుగైన హైవే మైలేజీని కోరుకునే కస్టమర్లలో డీజిల్-ఆటోమేటిక్ కలయిక బాగా ప్రాచుర్యం పొందుతోంది. కియా సోనెట్ 2020లో భారత మార్కెట్లో ప్రారంభించినప్పటి నుండి కంపెనీకి ప్రసిద్ధ వాహనంగా ఉంది. ఈ ౨ఖఎ ఇటీవల దేశంలో ఐదు లక్షల యూనిట్ల అమ్మకాల మార్కును దాటింది.

Printed , Published and Owned by POLAGONI ALIVELU, and Printed at Smilys Online, 6-7-48, Vanasthalipuram, Shopping Complex, Rangareddy-500070. Telangana State and Published from 17-10-25, Plot No.H.No. 4-136/12, Turkayamjal Journalist Colony, Rangareddy501510, Telangana State. Editor: POLAGONI ALIVELU. PRGI No. TGTEL/25/A3190. Phone No: +91 7989151815